విశాలాంధ్ర నంద్యాల
www.visalaandhra.com
కర్నూలు, సోమవారం 11, సెప్టెంబర్ 2023

ఆదరణ చూసి ఓర్వలేకనే చంద్రబాబు అక్రమ అరెస్ట్

- నంద్యాల అభివృద్ధిపై చర్చకు సిద్ధమా అని సందే ఎమ్మెల్యేకు సవాల్
- నిరాహార దీక్షల ప్రారంభంలో మాజీ మంత్రి ఫరూక్, మాజీ ఎమ్మెల్యే భూమా,ఏవీలు

విశాలాంధ్ర -నంద్యాల : ప్రజల్లో మాజీ ముఖ్యమంత్రి, తెలుగు దేశం పార్టీ అధినేత చంద్రబాబునాయుడుకు ప్రజల్లో వస్తున్న ఆదరణ చూసి ఓర్వలేకనే అరెస్ట్ చేసినట్లు మాజీ మంత్రి, టీడీపీ పోలిట్ బ్యూరో సభ్యులు ఎన్ఎండి ఫరూక్, మాజీ ఎమ్మెల్యే భూమా బ్రహ్మానందరెడ్డిలు ఆరోపించారు. నంద్యాల ఖలీల్ టాకీస్ ఆవరణలో జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్ఎండి ఫిరోజ్ ఆధ్వర్యంలో నిర్వహించిన రిలేనిరాహార దీక్షలను మాజీ మంత్రి, టీడీపీ పోలిట్ బ్యూరో సభ్యులు ఎన్ఎండి ఫరూక్, జిల్లా టీడీపీ అధ్యక్షులు మల్లెల రాజశేఖర్,మాజీ ఎమ్మెల్యే భూమా బ్రహ్మానందరెడ్డి, టీడీపీ సీనియర్ నాయకులు ఏవీ సుబ్బారెడ్డిలు ప్రారంభించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్రంలో చంద్రబాబు నాయుడుపై ఆదరణ పెరుగుతుందని, ఆయన సభలకు వస్తున్న జనాన్ని చూసి వైసీపీ నాయకులు అక్రమంగా చంద్రబాబును అరెస్ట్ చేశారని ఆరోపించారు. చంద్రబాబు మహిళలకు ప్రకటించిన పథకాలు ఉచితంగా మూడు సిలిండర్లు, ఉచిత బస్ ప్రయాణం తదితర పథకాలపై మహిళల్లో పెద్దఎత్తున ఆదరణ లభించిందని, రాష్ట్ర వ్యాప్తంగా మహిళలు పెద్దసంఖ్యలో ఆయన సభలకు బ్రహ్మరథం పడుతున్నారని, దీంతో కక్షపూరితంగా సీఎం జగన్ తప్పుడు కేసుల్లో అక్రమంగా చంద్రబాబు నాయుడును అరెస్ట్ చేయడం జరిగిందని ఆరోపించారు. నంద్యాలలో జరిగిన బహిరంగ సభలో జనాలు వేలల్లో పాల్గొనగా సందే ఎమ్మెల్యే శిల్పా రవి అవగాహనా రాహిత్యంతో మాట్లాడుతున్నారని, నంద్యాల అభివృద్ధిపై బహిరంగ చర్చకు సిద్ధమా అని ఆయన సవాల్ విసిరారు. నంద్యాలలో టీడీపీ చేసిన అభివృద్ధి పనులకే వాళ్ళ ప్రారంభోత్సవాలు చేస్తున్నారని ఎద్దేవా చేశారు. వైసీపీ ప్రభుత్వ హయాంలో ఏమైనా కొత్త పనులు చేశారా అని సూటిగా ప్రశ్నించారు. బాబు తిరిగి ముఖ్యమంత్రి అయితేనే రాష్ట్రం బాగుపడటంతో పాటు అభివృద్ధి పరుగులు పెట్టడం ఖాయమన్నారు. చంద్రబాబును అరెస్ట్ చేసినంత మాత్రాన టీడీపీ కార్యకర్తలు, నాయకులు భయపడతారని అనుకుంటే అది వారి భ్రమేనని, రెట్టింపు ఉత్సాహంతో టీడీపీ నాయకులు, కార్యకర్తలు పని చేస్తారన్నారు. టీడీపీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన రిలే నిరాహార దీక్షలను భూమా బ్రహ్మానందరెడ్డి, ఫరూక్, ఏవిలు పూలమాలలు వేసి దీక్షలను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో టీడీపీ రాష్ట్ర కార్యదర్శులు రామచంద్రరావు, ఏవిఆర్ ప్రసాద్, కౌన్సిలర్లు దూదేకుల జైనాబి, చెరుకు శ్రీదేవి, మహిళా నాయకురాలు విజయగౌరీ యాదవ్, నాసిరా, గోవిందు నాయుడు,దుమవత్‌స్వామి నాయక్, బుగ్గరాముడు, ముల్లా ఖాజా హుస్సేన్, గడిమేముల ఫరూక్, మహేష్ టిడిపి నాయకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. సాయంత్రం ఎవి సుబ్బారెడ్డి, డాక్టర్ బాబన్ లు నిమ్మరసం ఇచ్చి దీక్షలను విరమింపజేశారు.

ఎస్టీయూ కార్యాలయం ప్రారంభం

విశాలాంధ్ర - చాగలమర్రి : మండల కేంద్రమైన చాగలమర్రిలోని రిక్వెస్ట్ సాపు సమీపంలో నూతనంగా నిర్మించిన ఎస్టీయూ ఉపాధ్యాయుల సంఘ కార్యాలయాన్ని వైసీపీ రాష్ట్ర మైనారిటీసెల్ కార్యదర్శి బాబులాల్, ఎంపీపీ వీరభద్రుడు, ఉపసర్పంచ్ మహమ్మద్ సోహెల్‌లు ఆదివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎస్టీయూ సంఘం నాయకులు ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారానికి ఎంతో కృషి చేస్తున్నారన్నారు. ఏవైనా సమస్యలు ఉంటే తన దృష్టికి తీసుకొని వస్తే తన వంతుగా కృషి చేస్తానని హామీ ఇచ్చారు. అనంతరం స్థానిక బాలుర ఉన్నత పాఠశాలలో సన్మాన సభ ఏర్పాటు చేసి పదోన్నతి పొందిన ఉపాధ్యాయులు శ్రీనివాసులు, సంజీవరెడ్డి, అబ్దుల్‌ఖాదర్, ఉస్మాన్, విజయరాజు, నాగభూషణం, విశ్వనాథరెడ్డి, ప్రభావతి, మారుతిదేవి, హరిబాబు, అసనుల్లా ఖాన్‌లను ఎస్టీయూ సభ్యులు సన్మానించారు.

కార్యక్రమంలో ఎంఈఓలు అనురాధ, న్యామతుల్లా, మార్కెట్‌యార్డు డైరెక్టర్ జాబీర్, సింగిల్ విండో డైరెక్టర్ శ్రీనివాసులు,ఎంపీటీసీ ఫయాజ్, వైసీపీ నాయకులు బ్రాందీన్, షరీఫ్, షబ్బీర్, ఖాదర్‌బాష, ఎస్టీయూ నాయకులు సంజీవరెడ్డి, రాష్ట్ర నాయకులు శివశంకర్, ప్రసాద్, సుధాకర్‌గుప్త, వెంకటసుబ్బారెడ్డి, నారాయణరెడ్డి, శేషాద్రి,రాజశేఖర్‌రెడ్డి, నాగేంద్రకుమార్, మహబూబ్‌బాషా, శాస్త్రీ, శ్రీనివాసులు, కోటయ్య, జయరాజ్, లక్ష్మయ్య, నరసింహులు, రమాదేవి, లలితాకుమారి, సుజాతలు పాల్గొన్నారు.

అరాచక పాలనతో ప్రజలు విసుగెత్తారు

- వైసీపీని తరిమికొట్టే రోజులు దగ్గరపడ్డాయి
- ఇంటి వద్ద నుండి నాలుగు రోడ్ల కూడలి వరకు పాదయాత్ర
- మహాత్మా గాంధీ, అంబేద్కర్‌లకు నివాళులు అర్పించిన మాజీమంత్రి

విశాలాంధ్ర - ఆళ్లగడ్డ : రాష్ట్రంలో వైసీపీ అరాచక పాలనతో ప్రజలు విసుగెత్తిపోయారని, ఆ ప్రభుత్వాన్ని తరిమికొట్టే రోజులు దగ్గరపడ్డాయని మాజీ మంత్రి భూమా అఖిల ప్రియ అన్నారు.మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అక్రమ అరెస్టుకు నిరసనగా ఆదివారం ఆమె నిరసన వ్యక్తం చేశారు. స్వగృహం నుండి నాలుగు రోడ్ల కూడలి వరకు ర్యాలీగా వచ్చి మహాత్మాగాంధీ, అంబేద్కర్ విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా నాలుగు రోడ్ల కూడలిలో ఆమె మాట్లాడుతూ జి -20 సదస్సు కోసం ఇతర దేశాల నేతలు సమావేశంలో పాల్గొంటున్న సమయంలో ప్రపంచదేశాల్లో పేరు పొందిన ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడును వైసీపీ ప్రభుత్వం అక్రమ కేసులు బనాయించి అరెస్టు చేయడం బాధకరమైన విషయమన్నారు. వైసీపీ డైవర్షన్‌పాలి టిక్స్ చేస్తోందని అఖిలప్రియ ఆరోపించారు. ఎఫ్ఐ ఆర్లో పేరు లేకుండానే నంద్యాలలో ఉన్న చంద్రబాబును తెల్లవారుజామున పెద్ద సంఖ్యలో పోలీసులు వచ్చి అరెస్టు చేశారన్నారు. చంద్రబాబుకు వయసురీత్యా కూడా మర్యాద ఇవ్వకపోవడం బాధాకరమన్నారు. కొందరు పోలీసు అధి కారులు మనసు చంపుకొని ప్రభుత్వం చెప్పిన పనులు చేస్తున్నారని, మరికొందరు పోలీసు అధికారులు ముఖ్య మంత్రి జగన్ మెప్పుకోసం అత్యుత్సాహాన్ని ప్రదర్శిస్తున్నార న్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. తెలుగుదేశం పార్టీకి ప్రజలు నీరాజనాలు పడుతుంటే ఓర్వలేకనే అక్రమ కేసులను బనయిస్తున్నారన్నారు. వైసీపీకి డిపాజిట్లు కూడా రావని, ప్రజలు తరిమికొట్టే రోజులు దగ్గర వడ్డాయన్నారు. ప్రభుత్వానికి వ్యతిరేకంగా మాట్లాడితే కేసులు బనాయించడమే లక్ష్యంగా పెట్టుకున్నారన్నారు.తెలుగుదేశం పార్టీ తరఫున సోమవారం బంద్‌కు పిలుపు నిచ్చామని తెలిపారు. ప్రజలందరూ స్వచ్ఛందంగా సహకరించాలని ఆమె కోరారు.

కార్య క్రమంలో కౌన్సిలర్ హుస్సేన్ భాష, మాజీ జెడ్పిటిసి చాంద్ బాషా, కూడాల నారాయణరెడ్డి, నంద్యాల టీడీపీ అధికార ప్రతినిధి పసల రాముయాదవ్, ఆళ్ల నాగ శ్రీనివాసులు, కాంట్రాక్టర్ నన్నే బాయ్ గారి జిలాన్, మాధవరెడ్డి, బొమ్మిరెడ్డి, నూర్జహాన్, మాజీ కౌన్సిలర్ రమీజా తది తరులు పాల్గొన్నారు.

మల్లన్న సేవలో సుప్రీంకోర్టు న్యాయమూర్తి

విశాలాంధ్ర - శ్రీశైలం : ప్రముఖ శైవక్షేత్రంగా విరాజిల్లుతున్న శ్రీశైలంలోని శ్రీ భ్రమరాంబ మల్లికార్జున స్వామి వార్లను భారత సుప్రీంకోర్టు న్యాయమూర్తి జస్టిస్ ప్రశాంత్ కుమార్ మిశ్రా కుటుంబ సమేతంగా స్వామి అమ్మవార్లను దర్శించుకుని సేవించుకున్నారు వీరికి ఆలయ రాజగోపురం వద్ద ఆలయ అధికారులు సోదర స్వాగతం పలికారు అనంతరం స్వామివారికి అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించు కున్నారు అమ్మవారి ఆశీస్సుల మండపంలో జస్టిస్ ను ఆలయ అర్చక వేద పండితులు ఆశీర్వదించి స్వామి అమ్మవార్ల ప్రసాదాలు అందించారు. వీరితో పాటు హైకోర్టు న్యాయమూర్తి ఏవి శేష సాయి ప్రిన్సిపల్ జిల్లా జడ్జి ఎన్ శ్రీనివాసరావు రెవెన్యూ అధికారి బి.పుల్లయ్య, దేవస్థాన కార్యనిర్వహణ అధికారి ఎస్. లవన్నలు ఉన్నారు.

ప్రో వాలీబాల్ విజేత వైట్ వాకర్స్ టీమ్

విశాలాంధ్ర - నంద్యాల : గురు రాజా ఇంట్రా స్కూ ల్లో భాగంగా ప్రో వాలీ బాల్ టోర్నమెంట్ ఘనం గా నిర్వహించినట్లు పాఠ శాల డైరెక్టర్ పి.షేక్షావలి రెడ్డి తెలిపారు. 200 మంది విద్యార్థులను 15 టీములుగా ఏర్పాటు చేసి, 15 మంది పిఇటి మాస్టర్ల పర్యవేక్షణలో నిర్వహించారు. ప్రో వాలీబాల్ టోర్నమెంట్ విజేతల బహుమతి ప్రధానోత్సవానికి గురు రాఘవేంద్ర విద్యాసంస్థల చైర్మన్ దస్తగిరిరెడ్డి, మండల విద్యాశాఖాధికారి బ్రహ్మం ఫైనల్ మ్యాచ్ వీక్షించి విజేతలకు బహుమతి ప్రధానం చేశారు. ఈ టోర్నమెంట్ నందు బెస్ట్ ప్లేయర్ అభిషేక్‌కు మెమొంటోను ప్రధానం చేశారు.ప్రోవాలీబాల్ టోర్నమెంట్ విన్నర్స్‌గా వైట్‌వాకర్స్ టీమ్, రన్నర్స్‌గా రైజింగ్‌స్టార్స్ టీమ్ విజేతలుగా నిలిచారు. విజేతలకు మెడల్స్‌తో పాటు జ్ఞాపికలు అందజేసి వారి విజయాలను అతిథులు క్రీడాకారులను ప్రశంసించారు.

ప్రజా సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం

విశాలాంధ్ర - ఆళ్లగడ్డ : పేద ప్రజల సంక్షేమమే వైసీపీ ప్రభుత్వ ధ్యేయమని ఎమ్మెల్యే గంగుల బిజేంద్రారెడ్డి అన్నారు. ఆదివారం ఆళ్లగడ్డ మున్సిపాలిటీ 3వ సచివాలయం పరిధిలోని వడకండ్ల గ్రామంలోని కైలాష్ నగర్, గంగమ్మ గుడి వీధి, నాగిరెడ్డిపల్లె రోడ్డులో గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో శాసన సభ్యులు గంగుల పాల్గొన్నారు. ఈసందర్భంగా ఇంటింటికి వెళ్లి ప్రజలకు ప్రభుత్వం అందిస్తున్నటువంటి సంక్షేమ పథకాలను గ్రామస్తులకు వివరించారు. ఎమ్మెల్యే దృష్టికి వచ్చిన సమస్యలు వెంటనే పరిష్కరించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ఎమ్మెల్యే వెంట కేంద్ర కాటన్ బోర్డు మాజీ సభ్యులు శ్రీనివాసరెడ్డి, బద్రి భాస్కర్‌రెడ్డి, బద్రి సుధాకర్‌రెడ్డి, నాయకులు, కార్యకర్తలు తదితరులు ఉన్నారు.

బాబు అరెస్ట్ అ ప్రజాస్వామికం

మాట్లాడుతున్న మాజీ ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్‌రెడ్డి

విశాలాంధ్ర - వెలుగోడు : స్కిల్ స్కామ్ పేరుతో మాజీ ముఖ్యమంత్రి, తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షుడు చంద్రబాబు నాయుడును అరెస్ట్ చేయడం అప్రజాస్వామిక చర్యని మాజీ ఎమ్మెల్యే, శ్రీశైలం నియోజకవర్గ టీడీపీ ఇంచార్జి బుడ్డా రాజశేఖర్‌రెడ్డి అన్నారు. చంద్రబాబు అరెస్ట్‌ను నిరసిస్తూ ఆదివారం మండల కేంద్రమైన వెలుగోడులోని పార్టీ కార్యాలయం వద్ద పార్టీ శ్రేణులు నిరాహారదీక్ష చేపట్టారు.సీఎం జగన్ పార్టీకి రోజులు దగ్గర పడటంతోనే అక్రమ అరెస్టులకు పాల్పడుతున్నారని ఆరోపించారు.కార్యక్రమంలో వెలుగోడు మండల టీడీపీ నాయకుల , కార్యకర్తలు పాల్గొన్నారు.

జిల్లాస్థాయి ఫుట్ బాల్ జట్టు ఎంపిక పోటీలు

విశాలాంధ్ర - నంద్యాల : నంద్యాల జిల్లా ఫుట్ బాల్ సంఘం ఆధ్వర్యంలో ఆదివారం స్థానిక ఎస్పీజీ మైదానంలో 16 ఏళ్లలోపు నంద్యాల జిల్లా బాల బాలికల జట్ల ఎంపిక పోటీలు జరిగాయి. ఈ సందర్భంగా నంద్యాల జిల్లా ఫుట్ బాల్ సంఘం అధ్యక్షులు కె.ఈ. వినయసాగర్ అధ్యక్షతన జరిగిన ప్రారంభోత్సవ కార్యక్రమంలో ఐఎంఏ రాష్ట్ర అధ్యక్షులు, ఫుట్ బాల్ జిల్లా సంఘం గౌరవాధ్యక్షుడు డాక్టర్ జి రవికృష్ణ ముఖ్య అతిథిగా పాల్గొని పోటీలు లాంచనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా ఫుట్ బాల్ సంఘం అధ్యక్షులు వినయ సాగర్ మాట్లాడుతూ నంద్యాల జిల్లా తరఫున రాష్ట్ర స్థాయి పోటీల్లో పాల్గొనే 16 ఏళ్లలోపు బాల,బాలికల ఎంపిక పోటీలు నిర్వహిస్తున్నామని,16 మందితో కూడిన జట్లు ఎంపిక చేయడం జరుగుతుందన్నారు.ఎంపికైన జట్లు అనంత పురంలో జరిగే 16 సంవత్సరాల లోపు రాష్ట్రస్థాయి ఫుట్‌బాల్ టోర్నమెంట్‌లో పాల్గొంటారని తెలిపారు. డాక్టర్ రవికృష్ణ మాట్లాడుతూ ప్రపంచంలో అత్యంత ఆదరణ కలిగిన క్రీడ ఫుట్‌బాల్ అన్నారు. ప్రాథమిక పాఠశాల దశలోనే మంచి నైపుణ్యం కల క్రీడాకారులను ఎంపిక చేస్తే భవిష్యత్తులో మన దేశంలో ఫుట్ బాల్ క్రీడ అభివృద్ధి చెందుతుందన్నారు.

ఈ కార్యక్రమంలో ఎస్పీజీ జూనియర్ కళాశాల ప్రిన్సిపల్, జిల్లా ఫుట్‌బాల్ సంఘం ఉపాధ్యక్షులు జెడ్. ఎస్.పి.దివాకర్, హరివరం జెడ్ పి స్కూల్ ప్రధానోపాధ్యాయులు మోహన్ రెడ్డి, నంద్యాల జిల్లా ఫుట్ బాల్ సంఘం కార్యదర్శి అనిల్ బాబు, కోశాధికారి జగదీష్, ఉపాధ్యక్షులు రాజు, సంయుక్త కార్యదర్శి రాజా చక్రవర్తి, నంద్యాల జిల్లా వివిధ ప్రాంతాల నుండి వచ్చిన 120 ఫుట్ బాల్ క్రీడాకారులు, వ్యాయామ ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

బాబు అరెస్టు నిరసిస్తూ..
సామూహిక నిరాహార దీక్ష చేపట్టిన బీసీ ఇందిరమ్మ

విశాలాంధ్ర - బనగానపల్లె : మాజీ ముఖ్యమంత్రి, తెలుగు దేశం పార్టీ జాతీయ అధ్యక్షుడు నారా చంద్రబాబు నాయుడు అరెస్ట్‌కు నిరసనగా స్థానిక పార్టీ కార్యాలయం సమీపంలో రాఘవేంద్ర బుక్ స్టాల్ వద్ద గల మూడు రోడ్ల కూడలిలో బీసీ ఇందిరమ్మ, బీసీ సోదరుడు బీసీ రామనాథ్‌రెడ్డి, సతీమణి బీసీ మహేశ్వరమ్మ అధ్యక్షతన సామూహిక నిరాహారదీక్ష కార్యక్రమాన్ని నాయకులు, కార్యకర్తల ఆధ్వర్యంలో ప్రారంభించారు. ఈ సందర్భంగా బీసీ ఇందిరమ్మ మాట్లాడుతూ చంద్రబాబు నాయుడుని ప్రభుత్వం వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో తీవ్ర పరిమాణాలు ఉంటాయని ఆమె హెచ్చరించారు. ఈకార్యక్రమంలో కాటిరెడ్డి మల్లికార్జున్‌రెడ్డి సర్పంచులు యడమకంటి తులసి రెడ్డి, బెదుదుల మహేశ్వర్ రెడ్డి, పట్టణ ఉపసర్పంచ్ బురానుద్దీన్, పట్టణ అధ్యక్షుడు ఖాసింబాబు, వార్డ్ మెంబర్ వెల్కమ్ అల్తాఫ్, అత్తర్ కలాం, ఇస్మాయిల్ ఖాన్, రాయలసీమ స్థలం, నరసింహారెడ్డి, రామసుబ్బారెడ్డి, హర్షద,శంకర్, బొబ్బల మద్దిలేటిరెడ్డి, బీసీ మదన్ భూపాల్ రెడ్డి, విష్ణువర్ధన్ రెడ్డి, కార్పెంటర్ షబ్బీర్, టైలర్ రమణ, అన్వర్ సాహెబ్, విష్ణువర్ధన్ రెడ్డి, ఖాదర్, పవన్,పిఏ మురళీమోహన్‌రెడ్డి, పార్టీ నాయకులు, కార్యకర్తలు, మహిళలు, అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

విగ్రహాలు కొనేందుకు ఆసక్తి

విశాలాంధ్ర - బనగానపల్లె : వినాయకుని దుకాణాల్లో వినాయక విగ్రహాల కొనుగోలు దారులతో పండగ వాతావరణం నెలకొంది. ఈనెల 18 నుంచి 22వ తేదీ వరకు వినాయక చవితి పండుగ సందర్భంగా వినాయకుల విగ్రహాల దుకాణాల్లో భక్తుల రద్దీ ప్రారంభమైంది. వినాయ కుని పండగ సమీపిస్తుడంతో భక్తులు కొనుగోలుదారుల వినాయకుని విగ్రహాల దుకాణాల్లో చేరుకొని తమకు నచ్చిన విగ్రహానికి ఖరీదు మాట్లాడుకుని కొనుగోలు చేస్తున్నారు. కుమ్మరిలు వినాయకుని విగ్రహం అడుగులను బట్టి ధర నిర్ణయిస్తూ అమ్ముతున్నారు. వినాయ కుని దుకాణాలు కరెంట్ ఆఫీస్ ఎదురుగా కూరగాయల మార్కెట్ ప్రక్కన వెలిశాయి. ప్రజలు ముందస్తుగా తమకు మెచ్చిన విగ్రహాలు ఎంపిక చేసుకొని వెళుతున్నారు.

ముందుంది ముసళ్ల పండగ
టీడీపీ మైనార్టీ సెల్ ఉపాధ్యక్షుడు అన్సర్ భాష

విశాలాంధ్ర - చాగలమర్రి : మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడుని అక్రమ అరెస్టు చేసి ప్రభుత్వం శునకా నందం పొందుతున్నదని ముందుంది ముసళ్ళ పండగని తెలుగుదేశం పార్టీ మైనార్టీసెల్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు అన్సర్‌బాషా అన్నారు. ఆదివారం చాగలమర్రిలోని అడ్డవాగు సమీపంలో చంద్రబాబు అరెస్టుకు నిరసనగా మైనార్టీ సెల్ ఉపాధ్యక్షుడు అన్సర్ భాష, మండల కన్వీనర్ నరసింహారెడ్డిల ఆధ్వర్యంలో రిలే నిరాహార దీక్షను చేపట్టారు. దీక్షా శిబిరంలో కూర్చున్న నాయకులకు గ్రామ నాయకులు పూలమాలలు వేసి సంఘీభావం తెలిపారు. కార్యక్రమంలో టీడీపీ నాయకులు, టీఎన్‌టీయూసీ రాష్ట్ర కార్యదర్శి గుత్తి నర్సింహులు, కొలిమి హుస్సేన్ వలి, షరీఫ్, మాభాష, తదితరులు పాల్గొన్నారు.

మనసున్న మారాజు జగనన్న

విశాలాంధ్ర - నంద్యాల : మనసున్న మారాజు ఎవరైనా ఉన్నారంటే అది ఒక్క ముఖ్యమంత్రి జగన్‌మోహన్ రెడ్డే నని, వైసీపీ ప్రభుత్వంలో అంతా మంచే జరుగుతుందని ఎమ్మెల్యే శిల్పారవి రెడ్డి పేర్కొన్నారు. పట్టణంలోని 8వ వార్డులో 146వ రోజు గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమం వార్డు ఇంచార్జ్ నిజాంఖాన్, కౌన్సిలర్ తౌహీద్ ఆధ్వర్యంలో నిర్వహించారు.ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్ ప్రజలకు మంచి చేయాలనే యోచనతోనే అనేక సంక్షేమ పథకాలను అమలు చేస్తున్నారని గుర్తు చేశారు. ఇంకా ఎవరైనా అర్హత కలిగి పథకాలను అందుకోలేకపోతున్న వారిని గుర్తించి వారందరికి పథకాలు అందేలా చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. పారదర్శక పాలన చేస్తున్న ముఖ్యమంత్రి జగనన్న బాటలోనే తాము పయనిస్తూ, నంద్యాలను నందనవనంగా తీర్చిదిద్దేందుకు కృషిచేస్తున్నామన్నారు. రానున్న ఎన్నికల్లో మంచి చేసిన వైసీపీ ప్రభుత్వానికి ప్రజలు అండగా నిలవాలన్నారు. మరోమారు ముఖ్యమంత్రిగా జగనన్నను గెలిపించాలని కోరారు.ఎమ్మెల్యే వెంట మున్సిపల్ ఛైర్ పర్సన్ మాబున్నీసా, వైసీపీ కౌన్సిలర్లు, కో-ఆప్షన్ సభ్యులు, వార్డు ఇన్చార్జులు, ప్రభుత్వాధికారులు ఉన్నారు.

కన్నుల పండుగగా గ్రామోత్సవం

విశాలాంధ్ర - అవుకు : మండల కేంద్రమైన అవు కులో శ్రీకృష్ణాష్టమి వేడుకల్లో భాగంగా శ్రీకృష్ణుడికి ఆదివారం భక్తులు గ్రామోత్సవం కన్నుల పండుగగా నిర్వహించారు. ఆచార్య ప్రబోధానంద స్వాముల ఆశీర్వాదంతో త్రైత సిద్ధాంతం ఆధ్వర్యంలో టైలర్ జయన్న ఇంటి వద్ద వేప చెట్టు కింద ప్రతిష్టించిన శ్రీ కృష్ణుడి విగ్రహాన్ని అంద మైన పల్లకిలో గ్రామోత్సవాన్ని నిర్వహించారు. ఈగ్రామోత్సవం మార్కె ట్ వీధి, బస్టాండు, రాజా వీధి సెంటరు, చాకలిపేట మీదుగా తిరిగి మార్కెట్ వీధిలోని వేదిక వద్దకు చేర్చారు. భక్తులు పెద్దఎత్తున స్వామి వారి దర్శించుకుని మొక్కులు సమర్పించుకున్నారు. కమిటీ సభ్యులు భక్తులకు తీర్థప్రసాదాలను అందజేశారు. కార్యక్రమంలో త్రైతసిద్ధాంత సభ్యులు మీర్జాపురం రామకృష్ణారెడ్డి, నరేంద్ర, జయనాగేంద్రప్రసాద్, జయప్రసాద్, చంద్రమోహన్, తదితరులు పాల్గొన్నారు.

మండల స్థాయి ఎంపిక క్రీడా పోటీలు

- 13 న అండర్-14
- 14న అండర్-17 ఎంపికలు

విశాలాంధ్ర - పాములపాడు : మండల స్థాయి ఎస్ జి ఎఫ్ క్రీడా పోటీలు ఈనెల 13 14 వ తారీఖున ఏఎన్ఆర్ జడ్పీ ఉన్నత పాఠశాలలో నిర్వహిస్తున్నట్లు ఎస్ బాలాజీ నాయక్ ఆదివారం తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండల స్థాయి ఎస్‌జిఎఫ్ క్రీడలు ఈనెల 13న బుధవారం ఉదయం 9 గంటలకు అండర్-14 బాల,బాలికలు, 14న ఉదయం 9గంటలకు గురువారం అండర్-17 బాల బాలికలకు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు.ఈఎంపిక పోటీలు మండల కేంద్రంలోని పాములపాడు జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాలలో నిర్వహించడం జరుగుతుందని వివరించారు.రాష్ట్ర స్కూల్ గేమ్స్ సమాఖ్య ఆధ్వర్యంలో (ఎస్‌జీఎఫ్)-9 కీడాం శాల్లో కబడ్డీ, ఖో-ఖో, త్రోబాల్, బాల్‌బ్యాట్మింటన్, వాలీ బాల్, షటిల్ బ్యాట్మింటన్, టెన్నికాయట్, యోగా, అథ్లెటిక్ క్రీడాంశాల్లో అండర్ -14 , అండర్ -17 బాల బాలికలకు ఎంపిక పోటీలు నిర్వహిస్తున్నట్లు మండల ఎస్‌జిఎఫ్ సమన్వయకర్త నాగరాజు పేర్కొన్నారు.మండలస్థాయిలో ఎన్నికైన క్రీడాకారులు త్వరలో జరగనున్న నియోజకవర్గ స్థాయి ఎంపిక పోటీల్లో పాల్గొంటారన్నారు. మండలంలోని ప్రభుత్వ, ప్రైవేటు యాజమాన్యాల కింద పని చేస్తున్న పాఠశాలల్లోని విద్యార్థులు అందరూ పాల్గొనవచ్చని పాములపాడు ఎజిఎఫ్ మండల ఇంచార్జ్ నాగరాజు సూచించారు.

ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయురాలు వెంకట సుబ్బమ్మ, వ్యాయామ ఉపాధ్యాయులు రాజశేఖర్, శ్రీనివాసులు, సుమలత, సాయి కృష్ణ, కళ్యాణిలు పాల్గొన్నారు.

పెంపుడు జంతువులను వీధుల్లోకి వదిలితే చర్యలు

పోలీసు అధికారులు ఆటో మైక్ ద్వారా ప్రచారం

విశాలాంధ్ర - కొలిమిగుండ్ల : పెంపుడు జంతువులు పశువులను ఇస్తానుసారంగా అక్రమంగా వీధుల్లోకి వదిలితే యజమానులపై చర్యలు తప్పవని ఎస్ఐ రమేష్ రెడ్డి హెచ్చరించారు. ఆదివారం మండలంలోని ఆయా గ్రామాలలో పోలీసులు ఆటో మైక్ ద్వారా పెంపుడు జంతువులను వీధుల్లోకి వదిలితే కలిగే ప్రమాదాలు, ఇతర అవాంఛనీయ సంఘటనలపై ప్రజలకు అవగాహన కల్పించారు. ఆవులు, గేదెలు, కుక్కలు, మేకలను పెంచుకునే యజమానులు ఇష్టానుసారంగా రోడ్లమీదకి వదిలి వేయవద్దని తెలిపారు. వీధులలో ప్రధాన రహదారులలో సంచరించడం, రోడ్డుకు అడ్డంగా నిలబడడంతో తరచూ రోడ్డు ప్రమాదాలు చోటు చేసుకుంటున్నాయన్నారు.కొన్నిసార్లు ఆవులు అకస్మికంగా ప్రజలను పొడుస్తున్నాయని, గ్రామాల్లోని సమీపంలోని పంటలను నాశనం చేస్తున్నాయన్నారు. ఇటీవల మండల కేంద్రంలో ఆవులు పలువురుని పొడిచి గాయపరిచాయన్నారు. జంతువులను పెంచుకునే యజమానులు ఇష్టానుసారంగా వీధుల్లోకి వదలకుండా జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. ఇలాంటి వాటిపై ఎవరైనా ఫిర్యాదు చేస్తే చర్యలు తప్పవని ఎస్ఐ హెచ్చరించారు.

బాలిక అదృశ్యం

విశాలాంధ్ర - బనగానపల్లె : బాలిక అదృశ్యమైన కేసు నమోదు చేసినట్లు నందివర్గం ఎస్ఐ రామా నుజన్ రెడ్డి పేర్కొన్నారు. ఎస్ఐ వివరాల మేరకు నందివర్గం పోలీస్ స్టేషన్ పరిధిలోని పలుకూరు దేవనగర్ బిల్డింగ్స్ గ్రామానికి చెందిన మోరే చిన్నబాబు కుమార్తె మోరే మాధవి (14) ఏళ్ల అమ్మాయి ఈనెల 8న రాత్రి తమ ఇంట్లో కుటుంబ సభ్యులతో కలిసి భోజనం చేసి రాత్రి పడుకున్న తర్వాత ఇంటి నుండి వెళ్లి పోయిందని తెలిపారు. చుట్టు పక్కల, బంధువుల దగ్గర విచారించిన ఆచూకీ తెలియరాలేదు. దీంతో అమ్మాయి తల్లి మోరే చిన్న లక్ష్మీదేవి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ పేర్కొన్నారు.

విశాలాంధ్ర కర్నూలు
www.visalaandhra.com
కర్నూలు,సోమవారం 11,సెప్టెంబర్ 2023

కలకలం రేపుతున్న క్షుద్ర పూజలు

- భయాందోళనలో స్థానిక ప్రజలు
- సంత బజారులో క్షుద్రపూజలు

విశాలాంధ్ర - వెల్దుర్తి రూరల్ : మండల కేంద్రమైన వెల్దుర్తి సంత బజారులో క్షుద్రపూజలు కలకలం రేపాయి. ఆదివారం వేకువ జామున ఒక ఇంటి ముందున్న మెట్లపై క్షుద్రపూజలు కలకలం రేపింది. స్థానికంగా నివాసం ఉంటున్న మారెన్న ఇంటి మెట్ల దగ్గర, ఎదురుగా ఉన్న దుకాణం దగ్గర కోడి గుడ్డిపై నల్లరంగుతో గీసిన బొమ్మ, కుంకుమ, పసుపు పూసి కోసిన నిమ్మకాయలు వంటి వాటితో క్షుద్రపూజలకు సంబందించిన ఆనవాళు దర్శనమిచ్చాయి. ఉదయాన్నే నిద్రలేచిన కుటుంబీకులు మెట్లపై ఉన్న వాటిని చూసి ఒక్కసారిగా భయాందోళనకు గురైయ్యారు.అదేవిధంగా నల్ల కవర్లో ఉన్న మరికొన్ని సామాగ్రి రాత్రి ఏవైనా జంతువులు లాకెళ్ళి ఉండొచ్చని మారెన్న కుటుంబీకులు, స్థానికులు చర్చించుకుంటున్నారు. రెండేళ్ళలో ఇలా జరగడం పదోసారిని కుటుంబీకులు పేర్కొన్నారు. గతంలో సంత బజారులో ఎక్కువగా ఆర్యవైశ్యులు నివాసం ఉండేవారని, క్షుద్రపూజల కారణంగా వారి వ్యాపారాలు సరిగ్గా నడవక పోవడంతో కొత్తబస్టాండ్ వ్యాపారాలు ఎక్కువ కావడం, అక్కడ ట్రాఫిక్ ఇబ్బంది కావడంతో ఆర్యవైశ్యులు సంతబజారును ఖాళీ చేయడం జరిగిందని స్థానికులు పేర్కొన్నారు.కొందరు ఉద్దేశ్యపూర్వకంగానే ఈ క్షుద్రపూజలు చేసినట్లు స్థానికులు ఆరోపిస్తున్నారు. అనంతరం బాదితుడి ఫిర్యాదు మేరకు స్థానిక పోలీసుస్టేషన్లో ఎస్సై చంద్రశేఖరరెడ్డికి ఫిర్యాదు చేశారు.

ఆలయ నిర్మాణం మహాద్భుతం

- భవిష్యత్తులో పెద్ద పుణ్యక్షేత్రంగా వెలుస్తుంది
- ప్రముఖ సినీనటుడు సుమన్

విశాలాంధ్ర - కోడుమూరు : కోడుమూరులో నూతనంగా నిర్మించబడుతున్న పంచాయతన దేవతల సహిత లక్ష్మీవెంకటేశ్వర స్వామి ఆలయం భవిష్యత్తులో పెద్ద పుణ్యక్షేత్రంగా వెలుస్తుందనీ ప్రముఖ సినీనటుడు హీరో సుమన్ అన్నారు. ఆదివారం కోడుమూరు పట్టణంలోని స్థానిక వెంకటేశ్వరనగర్‌లో ఆలయ ప్రధాన సేవకులు ఎద్దుల మహేశ్వరరెడ్డి ఆధ్వర్యంలో నూతనంగా పునర్నిర్మాణమవుతున్న పంచాయతన దేవతల సహిత లక్ష్మీవెంకటేశ్వరస్వామి ఆలయ తూర్పు ముఖద్వారాన్ని ప్రారంభించేందుకు ముఖ్యఅతిథిగా ప్రముఖ సినీనటుడు హీరో సుమన్, మరో సినీనటుడు మీనాక్షి రెడ్డి,అలాగే కేడీసీసీ చైర్ పర్సన్ విజయమనోహరి, కర్నూల్ మాజీ ఎమ్మెల్యే ఎస్వీ మోహన్ రెడ్డి,జడ్పిటిసి రఘునాథరెడ్డి,వైసిపి వైద్య విభాగం రాష్ట్ర నాయకులు ఆదిమూలపు సతీష్,కేవీ విద్యాసంస్థల అధినేత కేవీ సుబ్బారెడ్డి,కోట్ల హరిచక్రపాణిరెడ్డి దంపతులతోపాటు తదితర ముఖ్యులందరూ హాజరయ్యారు. ముందుగా పట్టణానికి చేరుకున్న సినీహీరో సుమన్ కు స్థానిక కోట్ల సర్కిల్ వద్ద ఆలయకమిటీ సభ్యులు ఘనంగా స్వాగతం పలికారు. అక్కడినుంచి ఆయన వాహనంపై నిలుచుని దారిపొడువునా జేజేలు పలికిన ప్రజలకు హీరో సుమన్ అభివాదంచేస్తూ వెంకటేశ్వరనగర్ లోని ఆలయ నిర్మాణం వద్దకు చేరుకున్నారు.అక్కడ ఆయనకు వేదపండితులు పూర్ణకుంభంతో స్వాగతం పలికారు.ఈ సందర్భంగా సుమన్ మాట్లాడుతూ గొప్ప శిల్ప కళాకారులచే ఇంతటి మహోన్నతమైన, మహాద్భుతమైన పంచాయతన దేవతల సహిత ఆలయాన్ని నిర్మించడం ఇక్కడి కోడుమూరు ప్రజలు చేసుకున్న అదృష్టంగా భావిస్తున్నానన్నారు. ఈ ఆలయాన్ని సందర్శించి, ఆలయం చుట్టు 5ప్రదక్షణలు చేసి వేడుకున్న భక్తులందరికీ మంచి జరగాలని,వారు కోరుకున్న కోరికలను ఆ భగవంతుడు తీర్చాలని మనసారా కోరుకుంటున్నట్లు చెప్పారు.అన్నమయ్య చిత్రంలో వెంకటేశ్వరస్వామి పాత్ర లభించడం నాకు పూర్వజన్మ సుకృతమన్నారు. అద్భుతమైన నిర్మాణం జరుగుతున్న ఆలయాన్ని సందర్శించేందుకు నన్ను ఆహ్వానించి అవకాశం కల్పించినందుకు ఎద్దుల మహేశ్వరరెడ్డికి అభినందనలు తెలియజేస్తున్నానన్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు ఎద్దుల సత్యరెడ్డి,ఎద్దులసూర్యారెడ్డి, పెనుమాడ రాజశేఖర్, రాంప్రసాద్,ఎల్ఐసి తిమ్మారెడ్డి,కిరణ్, వెంకటేశ్వరరెడ్డి,వేణుగోపాల్,గంగాధర్ పాల్గొన్నారు.

ముగిసిన 48 వ రాష్ట్ర స్థాయి యోగాసనా పోటీలు

విశాలాంధ్ర - కర్నూలు : యోగ స్పోర్ట్స్ అసోసియేషన్ ఆఫ్ ఆంధ్ర ప్రదేశ్ యోగ అసోసియేషన్ కర్నూలు జిల్లా సంయుక్తా ఆధ్వర్యంలో గత రెండు రోజులుగా జిల్లా క్రీడా ప్రాధికార సంస్థ ఇండోర్ స్టేడియంలో జరిగిన 48వ రాష్ట్ర స్థాయి యోగాసనా పోటీలు ముగిశాయి. పోటీల ఓవరాల్ ఛాంపియన్ గా విశాఖపట్నం జిల్లా 67 పాయింట్స్ తో నిలువగా, రెండవ స్థానంలో (రన్నర్ ఆఫ్ ఛాంపియన్ గా) కర్నూలు జిల్లా జట్టు, మూడో స్థానంలో 52 పాయింట్లు కృష్ణా జిల్లా జట్టు నిలిచాయని రాష్ట్ర యోగా సంఘం చైర్మన్ లక్ష్మీకాంత్ రెడ్డి రాష్ట్ర యోగా సంఘం ప్రధాన కార్యదర్శి తెలిపారు. ఈ సందర్భంగా ఆదివారం ఇండోర్ స్టేడియంలో ఏర్పాటు చేసిన బహుమతుల ప్రధానోత్సవ కార్యక్రమానికి పాణ్యం ఎమ్మెల్యే కాటసాని రాంభూపాల్ రెడ్డి, 41 వ వార్డు కార్పొరేటర్ శ్వేతా రెడ్డి,స్పోర్ట్స్ మాజీ డైరెక్టర్ రవీంద్రనాథ్, వెంకటేశ్వర రైస్ మిల్ ఓనర్ భాస్కర్ రెడ్డి,ముఖ్య అతిథిలుగా హాజరై గెలుపొందిన విజేతలకు బహుమతులు అందజేశారు.ఈ సందర్భంగా కాటసాని రామ్ భూపాల్ రెడ్డి మాట్లాడుతూ ప్రతి విద్యార్థి క్రీడా స్ఫూర్తిని అలవర్చుకొని పోటీల్లో రాణించాలని అన్నారు. స్నేహభావాన్ని అలవర్చుకొని క్రీడా స్ఫూర్తిని పెంపొందించుకొని రానున్న పోటీల్లో విజేతలుగా నిలవాలని ఆకాంక్షించారు. అనంతరం రాష్ట్ర యోగ సంఘం ప్రధాన కార్యదర్శి అవినాష్ శెట్టి మాట్లాడుతూ సబ్ జూనియర్స్ జూనియర్ బాల, బాలికలు నవంబర్ 23 నుంచి 26 వరకు అస్సాం రాష్ట్రం గౌహతిలో జరగబోయే 48వ జాతీయ స్థాయి యోగాసనా పోటీల్లో ఆంధ్రప్రదేశ్ తరఫున ప్రాతినిధ్యం వహిస్తారు అన్నారు.రాష్ట్ర యోగ సంఘం సభ్యులు మురళీకృష్ణ,వెంకట్, చంద్రశేఖర్, డాక్టర్ రామారావు లు పాల్గొన్నారు.

విద్యార్థులకు ఉచిత హోమియోపతి చికిత్స

విశాలాంధ్ర - ఆదోని రూరల్ : బీపీ మండల్ జయంతి వారోత్సవాలు పురస్కరించుకొని బీసీ ఫెడరేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు దస్తగిరి నాయుడు ఆధ్వర్యంలో ఆదివారం మండగిరి పంచాయతీలో ఉన్న బిసి వసతి గృహంలో విద్యార్థులకు ఉచిత హోమియోపతి వైద్య పరీక్షలు డాక్టర్ సోమశేఖర్ నిర్వహించారు. అలర్జీ,ఆస్మా, దగ్గు,తలనొప్పి,కీళ్ల నొప్పులు, గ్యాస్ట్రిక్,పులిపిర్లు, చర్మవ్యాధులు మొదలగు వ్యాధులు పరీక్షించి 250 మంది విద్యార్థులకు ఉచితంగా మందులను అందజేయడం జరిగింది. మహాత్మ జ్యోతిరావు పూలే,బిపి మండల్ చిత్రపటాలకు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో హాస్టల్ వార్డెన్ విశ్వనాథ్ రెడ్డి,చెన్న బసప్ప,రమేష్ ఆచారి,షేక్షావలి, కోదండ,రాముడు ఉన్నారు.

టైక్వాండో క్రీడాకారులకు దుస్తులు పంపిణీ

విశాలాంధ్ర - కర్నూలు సిటీ : స్థానిక పెద్ద మార్కెట్ లక్ష్మి నరసింహ కళ్యాణ మండపం హాల్లో ఆదివారం టైక్వాండో చిన్నారులకు దుస్తులు డాక్టర్ శంకర్ శర్మ పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చిన్నతనం నుంచే చదువుతోపాటు ప్రతి ఒక్కరూ క్రీడలో సాధన చేయాలని తెలియజేశారు. ఆత్మ రక్షణ క్రీడా టైక్వాండో కు రోజు సమయం కేటాయించి శిక్షణ పొందాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా జాయింట్ సెక్రెటరీ టి వెంకటేశ్వర్లు, వీరేష్, రోహిత్, అజయ్,రోహిత్, తిలక్,అఖిల్,కృష్ణ సాయి,నందిని,శ్రీలలిత, అశ్విని,ఉదయ్ కుమార్, మధుసూదన్, లక్కీ బండారి, మల్లేష్, విశ్వాస్ పాల్గొన్నారు.

ఫూట్ బాల్ జిల్లా అధ్యక్షులు గా ముప్పా రాజశేఖర్

విశాలాంధ్ర - కర్నూలు : కర్నూలు జిల్లా నూతన కార్య వర్గ ఎన్నిక సమావేశం ఆదివారం ఉదయం బుధవార పేటలో ని నాగ మయూరి గ్రాండ్ హోటల్‌లో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ ఫుట్ బాల్ సంఘం ప్రతినిధి రెడ్డప్ప పర్యవేక్షణలో అడ్వకేట్ కాశీ విశ్వనాథ్ ఎన్నికల అధికారిగా ఎన్నిక ప్రక్రియ నిర్వహించారు. ఏకగ్రీవంగ ముప్పు రాజశేఖర్ ను జిల్లా అధ్యక్షులుగా ఎన్నుకున్నారు. కార్యక్రమంలో నూతన కార్యవర్గాన్ని అడ్వకేట్ కాశీ విశ్వనాథ్ ప్రకటించారు. అధ్యక్షుడు గా ముప్పు రాజశేఖర్, కార్య దర్శి గా శ్రీనివాసులు, కోశధికారిగా ఆర్. మల్లికర్జానుడు లను ప్రకటించారు. కార్యక్రమంలో మహేష్, జగదీశ్, ఫూట్ బాల్ కోచ్ బ్రహ్మ కుమార్, శర్మ పలువురు జిల్లా ఫూట్ బాల్ సంఘ సభ్యులు పాల్గొన్నారు.

విద్యుత్ స్తంభాలు వినియోగంలోకి వచ్చేది ఎన్నడో...!

విశాలాంధ్ర - హొళగుంద : మండల కేంద్రమైన హొలగుందలో రోడ్డుకు అడ్డంగా ఉన్న విద్యుత్ తీగల కింది ఊడి పడకుండా బలంగా ఉండే విద్యుత్ స్తంభాలతో జంక్షన్ విద్యుత్ స్తంభాలు ఏర్పాటు కోసం కాంట్రాక్టర్ అధికారులు విద్యుత్ స్తంభాలకు విద్యుత్ పరికరాలను బిగించి రోడ్డుకు అడ్డంగా వదిలివేయ డంతో ప్రజలు తీవ్ర ఇబ్బంది పడుతున్నారు. విద్యుత్ ఆంగ్లర్లు రోడ్డుకు అడ్డంగా ఉండడం లో రాత్రివేళలో తగిలి కిందపడు తున్నామని ప్రజలు ఆదివారం తెలిపారు. ఇప్పటికైనా విద్యుత్ అధికారులు చర్యలు తీసుకుని విద్యుత్ స్తంభాలను అమర్చి విద్యుత్ సమస్య విద్యుత్ ప్రమాదం జరగకుండా చూడాలని ప్రజలు విజ్ఞప్తి చేశారు.

నోటీసు

మహారాజశ్రీ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర వినియోగదారుల సమస్యల పరిష్కార కమీషన్, కానూరు, విజయవాడలో
F.A.I.A. No. 594/2023 in F.A.No. 277/2023 in CC No. 65/2021
(కర్నూలు జిల్లా వినియోగదారుల ఫోరమ్ కర్నూలు వారి ఫైలు)

బిట్వీన్ :
మెస్సర్స్. ఇఫ్కో టోకియో జనరల్ ఇన్సూరెన్స్ కంపెనీ లిమిటెడ్ రిప్.బై ఇట్స్ మేనేజర్ (లీగల్), సికింద్రాబాద్
...అప్పిలెంట్/ఆపోజిట్ పార్టీ
మరియు
షేక్ మహమ్మద్ రఫీ, ...రెస్పాండెంట్/కంప్లైనెంట్
టు:
షేక్ మహమ్మద్ రఫీ, తండ్రి. ముర్తుజ హుస్సేన్, నివాస ఫ్లాట్ నెం.జి-5, శ్రీ సాయిబాబా అపార్ట్‌మెంట్, ఆదర్శ నగర్, జి. పుల్లయ్య కాలేజ్ దగ్గర, కర్నూల్-518002.

పైనెంబరు పిటీషన్‌లో రెస్పాండెంట్ అయిన మీకు హైస్టేట్ కమీషన్/శ్రీకోర్టు ద్వారాను, రిజిష్టరు పోస్టు ద్వారాను నోటీసులు పంపిననూ మీకు ముట్టనందున ఈ పేపర్‌ప్రకటన ద్వారా నోటీసు చేయవలసినదిగా హైకోర్టు/స్టేట్‌కమీషన్ వారు ఆర్డరువేస్తూ ది.03-10- 2023కి వాయిదా వేసియున్నారు. సదరు వాయిదా రోజు ఉ॥గం॥ 10-30 ని॥లకు మీరు స్వయంగాగాని లేక మీ అడ్వకేటు ద్వారా గాని పై కమీషన్ వారి ఎదుట హాజరై మీకుగల ఆక్షేపణలు తెలుపు కోవలెను. లేనియెడల సదరు అప్పీలును మీపరోక్షమందు విచారించి తీర్మానించబడును. (శ్రీ కోర్టువారి ఉత్తర్వుల ప్రకారం)
వాయిదా తేది.03 -10- 2023

జి. శ్రీనివాస్,
అప్పీలెంటు తరపు అడ్వకేట్,గుంటూరు. సెల్: 9849275973

చంద్రబాబు అక్రమ అరెస్టును నిరసిస్తూ సామూహిక నిరాహార దీక్షలు...

- నిరాహార దీక్షలను విజయవంతం చేసినందుకు ధన్యవాదములు తెలిపిన పార్లమెంట్ పార్టీ అధ్యక్షులు బీ.టి.నాయుడు

విశాలాంధ్ర - కర్నూలు సిటీ : తెలుగుదేశంపార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబునాయుడు అక్రమ అరెస్టుకు నిరసనగా తెలుగుదేశంపార్టీ రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు జిల్లాలోని అన్ని నియోజకవర్గములలో తెలుగుదేశంపార్టీ పార్లమెంట్ మరియు నియోజకవర్గం ఇన్చార్జీలు వారి వారి పరిధిలో శాంతియుతంగా నిరాహార దీక్షలు చేపటడం జరిగిందని, ఇందులో భాగంగా కర్నూలులో పార్టీ అధ్యక్షుడనైన నా ఆధ్వర్యంలో ధర్నా చౌక్ దగ్గర నిరాహార దీక్ష కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగిందని, ఇందుకు సహకరించిన ప్రతి ఒక్కరికి పేరు పేరున కృతజ్ఞతలు, ధన్యవాదములను తెలియజేస్తున్నాను. భవిష్యత్తులో కూడా పార్టీ పిలుపు నిచ్చిన వెంటనే మీ యొక్క సహకారం అందించి మన పార్టీ ఉజ్వల భవిష్యత్తు కోసం, మన అధినాయకులు నారా చంద్రబాబునాయుడు గారు, యువ నాయకులు నారా లోకేష్ గారు, రాష్ట్ర అధ్యక్షులు అచ్చెన్నాయుడు గార్ల ఆదేశాను సారం భవిష్యత్తులో జరగబోయే కార్యక్రమాలకు కూడా మీరు ఇదే స్ఫూర్తితో సహకారం అందిస్తారని కోరుకుంటున్నాను. ఉదయం 11 గంటల నుండి నిరాహార దీక్షలను కొనసాగించి సాయంత్రం 5 గంటలకు విరమింపచేయడం జరిగింది. మాజి ఎం.ఎల్.సి కె.ఇ.ప్రభాకర్ దీక్ష శిభిరమును సందర్శించి దీక్ష చేస్తున్న పార్టీ నాయకులకు తన సంఘీభావం తెలియజేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర పార్టీ ప్రధాన కార్యదర్శి సోమిశెట్టి వెంకటేశ్వర్లు, రాష్ట్ర పార్టీ కార్యదర్శులు వై.నాగేశ్వరరావు యాదవ్, పి.జి. నరసింహులు యాదవ్, పోతురాజు రవికుమార్, రాష్ట్ర పార్టీ అనుబంధ కమిటీ సభ్యులు జె.తిరుపాల్ బాబు, నంది మధు, పరమేష్, సంజీవ లక్ష్మి, దాశెట్టి శ్రీనివాసులు, గోపినాధ్ యాదవ్, సోమిశెట్టి నవీన్, ఎల్లప్ప, సుభాష్ చంద్ర బోస్, కార్పొరేటర్లు జక్రియా అక్సారి, రమణమ్మ, పార్లమెంట్ పార్టీ అనుబంధ కమిటీ అధ్యక్షులు యస్. అబ్బాస్, కె.ఇ.జగదీష్ కుమార్, ముంతాజ్, జేమ్స్, పి.హనుమంతరావు చౌదరి, వై.నరసింహులు, సత్రం రామక్రిష్ణుడు, సుకన్య, లక్ష్మీదేవి, చంద్రకాంత్, గున్నామార్, మోతిలాల్, మాధవస్వామి, రమణ, సుందర్ రాజు మొదలగు వారితో పాటు నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

విశాలాంధ్ర- పత్తికొండ: తెలుగుదేశం పార్టీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అక్రమ అరెస్టును నిరసిస్తూ నియోజకవర్గ కేంద్రమైన పత్తికొండలో ఆదివారం స్థానిక నాలుగు స్తంభాల మండపం దగ్గర తెదేపా నియోజకవర్గ ఇన్చార్జి కేఈ శ్యాం బాబు ఆధ్వర్యంలో సామూహిక నిరాహార దీక్షలు చేపట్టడం జరిగింది. సామూహిక నిరాహార దీక్షలకు ముఖ్య అతిథులుగా తెలుగుదేశం పార్టీ జాతీయ ఉపాధ్యక్షులు కోట్ల సూర్య ప్రకాశ్ రెడ్డి, ఎమ్మెల్సీ కేఈ ప్రభాకర్ లు హాజరై ప్రసంగించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వైకాపా నాలుగున్నర సంవత్సరాల పాలనా కాలంలో రాష్ట్ర అభివృద్ధికి ఏమాత్రం కృషి చేయకపోగా, రాజకీయ కక్ష్య సాధింపు చర్యలకు పాల్పడుతూ తెలుగుదేశం పార్టీ నాయకుల పై అక్రమ కేసులు బనాయించి అరెస్టులు చేయడాన్ని తీవ్రంగా వ్యతిరేకించారు. మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ప్రభుత్వ వైఫల్యాలను ఎండగడుతూ ప్రజలలోకి దూసుకు వెళ్తుంటే , రాష్ట్ర ప్రభుత్వం ఓర్వలేక ఎటువంటి ఆధారాలు లేకపోయినా పోలీసుల చేత అర్ధరాత్రి అక్రమంగా అరెస్టు చేయించడం ఎంతవరకు సమంజసమని ప్రశ్నించారు. త్వరలో జరగబోయే అసెంబ్లీ ఎన్నికలలో వైసిపి కి ఓటమి భయం పట్టు కోవడంతోనే, ఇలాంటి దుశ్చర్యలకు పాల్పడుతున్నారని విమర్శించారు. అక్రమంగా అరెస్టు చేసిన చంద్రబాబును బేషరతుగా విడుదల చేయాలని డిమాండ్ చేశారు. తెదేపా సామూహిక నిరాహార దీక్షలకు సిపిఐ సంపూర్ణ మద్దతు తెలపడం జరిగింది. ఈ సందర్భంగా సిపిఐ మండల కార్యదర్శి డి. రాజా సాహెబ్ మాట్లాడుతూ జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం అధికారం చేపట్టినప్పటి నుండి రాజకీయ కక్ష్య సాదింపు చర్యలకు పాల్పడుతూ ప్రభుత్వ వైఫల్యాలను ప్రశ్నిస్తే అక్రమంగా కేసులు బనాయించి, అరెస్టులు చేయిస్తుందని విమర్శించారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు సాంబ శివారెడ్డి, బత్తిన వెంకట రాముడు, ప్రమోద్ కుమార్ రెడ్డి, మనోహర్ చౌదరి, తిమ్మయ్య చౌదరి, లోకనాథ్, కడవల సుధాకర్, సోమ్లా నాయక్, సింగం శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

విశాలాంధ్ర - హొలగుంద : తెలుగుదేశానికి రాష్ట్రంలో రోజురోజుకు పెరుగుతున్న ఆదరణను ఓర్వలేక పోలీసులను అడ్డం పెట్టుకొని టీడీపీ జాతీయ అధ్యక్షుడు చంద్రబాబు నాయుడుని అక్రమ అరెస్టు చేయడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామని టిడిపి పార్లమెంట్ అధ్యక్షుడు సయ్యద్ అప్సర్ భాష అన్నారు. ఎల్లార్తిలో శనివారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ భవిష్యత్తుకు గ్యారంటీ కార్యక్రమం ద్వారా ప్రజల్లో ధైర్యాన్ని నింపి నేనున్నానంటూ భరోసా కల్పిస్తున్న చంద్రబాబు నాయుడుకి ప్రజల్లో వస్తున్న ఆదరణను ఓర్వలేక జగన్ ప్రభుత్వం కుట్రపన్ని ఎలాంటి ఆధారాలు లేకుండా చంద్రబాబు అక్రమ అరెస్టు చేయడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నాము.ఆయన అన్నారు.

విశాలాంధ్ర - కర్నూలు లీగల్ : కల్లూరు చెన్నమ్మ సర్కిల్‌లో తెలుగుదేశం పార్టీ అధినేత నారా చంద్రబాబు నాయుడు అక్రమ అరెస్టును ఖండిస్తూ నిరసనగా ఆదివారం సామూహిక నిరాహారదీక్షను గౌరు చరితరెడ్డి చేపట్టారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా గౌరు వెంకటరెడ్డి హాజరయ్యారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చంద్రబాబు అక్రమ అరెస్ట్ చేయడం బాధాకర విషయమని, రాజకీయ కక్షతోనే ఇలాంటివి చేస్తున్నారని విమర్శించారు. కల్లూరు,పాణ్యం మండలాల అధ్యక్షులు రామాంజనేయులు, జయరామిరెడ్డి, మాజీ ఎంపీపీ మాధవి, మాజీ జిల్లా పరిషత్ చైర్మన్ ఆకేపోగు వెంకటస్వామి, మాజీ మార్కెట్‌యార్డ్ చైర్మన్ పెరుగు పురుషోత్తంరెడ్డి, నాయకులు, కార్యకర్తలు అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

బాబు విడుదల కోసం దేవరగట్టు లో ప్రత్యేక పూజలు

విశాలాంధ్ర - హొళగుంద : మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అక్రమ అరెస్టును నిరసిస్తూ స్కిల్ డెవలప్మెంట్ కేసులో నిర్దోషిగా విడుదల కావాలంటూ ఆదివారం దేవరగట్టు మాల మల్లేశ్వర స్వామికి ఆలూరు నియోజకవర్గం మాజీ టిడిపి ఇన్చార్జ్ వీరభద్ర గౌడ్ ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు చేశారు. స్వామివారికి పసుపు బండారార్చనతో రుద్రాభిషేకం మంగళహారతితో పూజించారు.అలాగే బాబు విడుదలను కోరుతూ 101కొబ్బరి కాయలను కొట్టి ప్రత్యేక పూజలు చేశారు.కార్యక్రమంలో మండల టిడిపి మాజీ కన్వీనర్ పి వీరన్న గౌడ్ జె బసవ పుట్టప్ప మహేష్ బండప్ప రామ రంగన్నటిడిపి నాయకులు కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

సాగునీటి ప్రాజెక్టుల నిర్మాణంలో ప్రభుత్వ నిర్లక్ష్యం

విశాలాంధ్ర - దేవనకొండ రూరల్ : జిల్లాలో సాగునీటి ప్రాజెక్టుల నిర్మాణంలో ప్రభుత్వం తీవ్ర నిర్లక్ష్య ధోరణి అవలంబిస్తుందని, పెండింగ్ ప్రాజెక్టుల నిర్మాణాలకు నిధులు కేటాయింపక రైతులకు సాగునీరు, త్రాగునీరు అందక తీవ్ర ఇబ్బందులు పడుతున్నట్లు ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి రామకృష్ణ, రైతు సంఘం అధ్యక్షులు వెంకటేశ్వర్లు, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు వీర శేఖర్ ఆరోపించారు. హంద్రీనీవా ద్వారా గుండ్లకొండ వద్ద ఏర్పాటు కోటకొండ మాచపురం వరకు సాగునీరు రైతులకు ఇవ్వాలని కోరుతూ రైతు సంఘం ఆధ్వర్యంలో ఆదివారం పి.కోటకొండ గ్రామంలో ప్రారంభమైన పాదయాత్ర బేతపల్లి, చెల్లెల చెలిమల బంటుపల్లి,గుడిమి రాళ్ల,మీదుగా గుండ్లకొండ కు చేరుకుంది. ఈ పాదయాత్రకు ముఖ్య అతిథులుగా వారు హాజరయ్యారు. రైతు సంఘం మండల కార్యదర్శి సూరి అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో వారు మాట్లాడుతూ పాలకుల, ప్రజా ప్రతినిధుల చిత్తశుద్ధి లోపం వలన ప్రతి ఏటా వర్షభావ పరిస్థితులతో కరువులు ఏర్పడి రైతులు పెట్టిన పెట్టుబడులు రాక ఆత్మహత్యలకు పాల్పడిన సంఘటనలు ఉన్నాయని గుర్తు చేశారు. ఈ ఏడాది ఖరీఫ్ సీజన్లో ఆగస్టు నెలలో వర్షాలు కురవక రైతుల పంటలు తీవ్రంగా దెబ్బతిన్నాయన్నారు. మండలంలో హంద్రీనీవా పెద్ద కాలువ ద్వారా నీళ్లు పోతున్నాయని,ఓడిసిపట్టి మండలంలోని ప్రతి ఎకరాకు నీళ్లు ఇచ్చే అవకాశం ఉందని అయినా అంగట్లో అన్ని ఉన్న అల్లుడు నోట్లో శని అన్నట్లు పాలకుల చిత్తశుద్ధి లోపం, బాధ్యతరాహిత్యం వల్ల మండల రైతాంగానికి శాపంగా మారిందని పేర్కొన్నారు.ఈ పాదయాత్రకు జిల్లా కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి మహేంద్ర నాయుడు మద్దతు తెలిపి పాదయాత్రలో పాల్గొని సంఘీభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా సమగ్ర అభివృద్ధి కమిటీ నాయకులు గౌస్ దేశాయ్, రైతు సంఘం, ప్రజా సంఘాల నాయకులు అశోక్, శ్రీరాములు,యూసుఫ్ భాష, బడే సాబ్, బజారి, ఓంకార్, సుధాకర్, శ్రీనివాసులు, మహేంద్ర, సుంకన్న పాల్గొన్నారు.

ఘనంగా కళాశాలల ఓరియంటేషన్ డే

విశాలాంధ్ర - కర్నూలు సిటీ : రవీంద్ర మహిళా ఇంజనీరింగ్ కళాశాల, జి.పుల్లయ్య ఇంజనీరింగ్ కళాశాలల ఓరియంటేషన్ డే కార్యక్రమం ఆదివారం స్థానిక జి.పుల్లయ్య ఇంజనీరింగ్ కళాశాలలో ఘనంగా నిర్వహించారు. కళాశాల చైర్మన్ జి.వి.యం.మోహన్ కుమార్ అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో రవీంద్ర విద్యాసంస్థల వ్యవస్థాపకులు జి.పుల్లయ్య, కళాశాలల అడ్వైజర్ డాక్టర్ ఇ.యస్. చక్రవర్తిలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జి. పుల్లయ్య మాట్లాడుతూ నేటి రోజుల్లో మానవునికి డబ్బు, ఆధునిక హంగులు ఎక్కువయ్యాయని, విద్య యొక్క ప్రాముఖ్యతను గుర్తించడం లేదని ఆవేదన వ్యక్తంచేశారు.ఏ వ్యక్తి అయినా విద్యలో నైపుణ్యం సంపాదిస్తే జీవితంలో గౌరవం లభిస్తుందన్నారు. డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్,శాస్త్ర సాంకేతిక పరిజ్ఞానంలో ప్రపంచ దేశాలను గడగడలాడించిన క్షిపని పితామహుడు డాక్టర్ అబ్దుల్ కలాం జీవితాలను ఆయన ఉదహరించారు. కళాశాలల సీఈఓ డాక్టర్ మమతా మోహన్,కళాశాలల ప్రిన్సిపాళ్లు డాక్టర్ సి. శ్రీనివాసరావు, డాక్టర్ కె.యి.శ్రీనివాసమూర్తి, కళాశాలల వివిధ డీన్లు, అధ్యాపకులు, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

విశాలాంధ్ర - కోడుమూరు : 1998వ విద్యా సంవత్సరంలో ఇంటర్మీడియట్ ద్వితీయ పూర్తి చేసుకున్న 1986-98 బ్యాచ్ పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం కోడుమూరు లో ఘనంగా జరిగింది.ఆదివారం పట్టణంలోని అప్పట్లో కళాశాల తరగతి గదులను నిర్వహించిన ప్రస్తుత జెడ్పీ ఉన్నత పాఠశాల అవరణలో 1996-98వ బ్యాచ్ ఇంటర్ పూర్తి చేసుకున్న పూర్వ విద్యార్థినీ-విద్యార్థుల ఆత్మీయ సమ్మేళన కార్యక్రమంలో వారికి చదువు చెప్పిన లెక్చరర్లను పూర్వ విద్యార్థులందరూ కలిసి ఘనంగా సత్కరించారు. ఆత్మీయ సమ్మేళనానికి జడ్పీ పాఠశాల హెడ్మాస్టర్ తైమూర్ భాష,ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ పద్మావతిలు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు.జడ్పీ ఉన్నత పాఠశాల హెడ్మాస్టర్ అధ్యక్షత వహించిన కార్యక్రమంలో లెక్చరర్లు ఈరన్న, గోవిందరెడ్డి,హేమంత్, మనెమ్మ,సుబ్బుకృష్ణ,రవి, ప్రభాస్,నర్సప్పలు అలాగే 1996-98 సంవత్సరంలో పనిచేసిన నాన్ టీచింగ్ సిబ్బంది లూర్దయ్య,మూర్తి, రాముడు,నాగప్ప తదితరులు హాజరయ్యారు వక్తలు మాట్లాడుతూ ఎవరూ చేయని విధంగా ఇంటర్మీడియట్ దశలో చదువుకున్న వారు గెట్ టుగెదర్ చేయడం చాలా సంతోషకరమని లెక్చరర్స్ అన్నారు. అనంతరం పూర్వ విద్యార్థులంతా కలిసి లెక్చరర్లను సన్మానించారు.ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు కమల,శివజ్యోతి, నిర్మల,రాజేశ్వరి,మహేశ్వరి,షాహినాజ్, గజేంద్రగౌడ్,అనిల్ కుమార్,ఖలీల్, మహమ్మద్ షఫీ, రామాంజనేయులు, గోకారి, రాజశేఖర్, శ్రీనివాసులు, షాకీర్, విశ్వనాథరెడ్డి, సురేష్, రాఘవేంద్ర, గౌరీనాథ్ చార్లెస్ తదితరులు పాల్గొన్నారు.

పదోన్నతులు పొందిన వారికి ఘనంగా సన్మానం

విశాలాంధ్ర - ఆదోని రూరల్ : పదోన్నతులు పొందిన వారికి ఉజ్వల మిత్రమండలి ఆధ్వర్యంలో గద్వాల నోడల్ ఆఫీసర్ హృదయరాజు అధ్యక్షతన అభినందన సభను ఆదివారం కిడ్డీస్ పాఠశాలలో ఏర్పాటు చేశారు. మండల డెవలప్మెంట్ ఆఫీసర్‌గా పదోన్నతి పొందిన దాస నాయక్,ఉత్తమ ఉపాధ్యాయులుగా ఎన్నికైన అమల్నాథ్, ప్రధానోపాధ్యాయులుగా పదోన్నతి పొందిన సత్యకు మరియు వేర్ హౌస్ సెంటర్లో డిప్యూటీ మేనేజర్ గా పదోన్నతి పొందిన కేశవలకు శాలువా కప్పి పూలమాలతో ఘనంగా సన్మానం చేయడం జరిగింది.ఉజ్వల మిత్రమండలిలో నాయకులుగా సభ్యులుగా కొనసాగుతూ విద్యార్థులకు సమాజానికి ఎన్నో సేవలను అందించడం అభినందనీయమని పలువురు కొనియాడారు.ప్రహ్లాద్,వెంకటేష్, ప్రేమ్ కుమార్,స్వామినాథ, ఉరుకుందు శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

పెంచిన ధరలకు వినియోగదారులు సహకరించాలి

విశాలాంధ్ర - ఆదోని : పెరిగిన ధరలకు అనుగుణంగా హోటల్,టీ స్టాళ్లలో ధరలు పెంపు ఈనెల 16 నుంచి అమల్లోకి తీసుకురావాలని ఆదోని హోటల్ అసోసియేషన్ కమిటీ తీర్మానం చేసింది. ఆదివారం ద్వారక ఫంక్షన్ హాల్ లో ఆదోని హోటల్ అసోసియేషన్ అధ్యక్షులు బసన్న గౌడ్ అధ్యక్షతన సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా గౌరవ సలహాదారులు విట్టా రమేష్, ఎస్ఎంబీ అనుబాయ్, వెంకటరెడ్డి,ఎన్.కే. సోమశేఖర్ పాల్గొని రాష్ట్రంలో పెరిగిన నిత్యవసర ధరలపై వారు మాట్లాడారు.ఈ కార్యక్రమంలో రహీం తుల్లా, కే.వీరేష్, దత్తు,కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

మంత్రి సహకారంతో రోడ్డు మరమ్మత్తులు

విశాలాంధ్ర - హొళగుంద : మండల కేంద్రం నుండి చిన్న హ్యాట వరకు

రోడ్డు అతుకులు గతుకులు, గుంతలు మయంగా ఏర్పడడంతో వాహన యజమానులు ప్రజలు తీవ్ర ఇబ్బంది నానా అవస్థలు పడి గ్రామాలకు చేరుకునేవారు.శేక్షావలి షాషావలి దర్గాల దర్శన కోసం భక్తులు ఎన్నో ప్రాయాసాలు పడి ఎల్లార్తి కి వెళ్లి దర్శనం పొందేవారు. అలాగే నెరనికి దేవరగట్టుకు ఇదే రోడ్డుపై ప్రజలు భక్తులు ప్రయాణించి స్వామి వారిని దర్శించుకునేవారు. అయితే ఆదివారం రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి గుమ్మనూరు జయరాం, వారి సోదరులు నెలకి దేవరగట్టు మాల మల్లేశ్వర ఆలయ కమిటీ చైర్మన్ గుమ్మనూరు శ్రీనివాసులు ఆలూ వైకాపా ఇన్చార్జ్ గుమ్మనూరు నారాయణస్వామి సహకారంతో వైకాపా నాయకుడు ఈసా మండల వైకాపా కన్వీనర్ షఫీ ఉల్లా ఎంపిటిసి శివన్న మాజీ ఎంపీటీసీ కంచప్ప లు రోడ్డు మరమ్మత్తులు చేశారు. గుంతలకు గరుసుమట్టిని పూడ్చి ట్రాక్టర్ ద్వారా లెవలింగ్ చేశారు. రోడ్డు మరమ్మతు చేయడం వల్ల ప్రజల భక్తుల రాకపోకలకు ఎలాంటి ఇబ్బంది లేకుండా పోయింది అద్వాన్నంగా ఉన్న చిన్న హట రోడ్డును కొత్త రోడ్డుతో నిర్మించాలని సర్పంచ్ డి.ఎస్ హేశనుల్ల మంత్రి జయరాం వారి సోదరులకు జిల్లా కలెక్టర్కు ఎంపీపీ జిల్లా పరిషత్ ఉపాధ్యక్షులకు విజ్ఞప్తి చేశారు.